ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 15.09.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి గౌరవం, హోదా లభిస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.
2. ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలనే డిమాండ్ తో ఈ రోజు ప్రైవేట్ వృత్తి విద్యా కళాశాలలు నిరవధిక బంద్ పాటిస్తున్నాయి.
3. వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రాష్ట్రంలో వచ్చే పదేళ్లలో దాదాపు 80వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.
4. ఈరోజు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం యెల్లో అలర్ట్ జారీచేసింది.

-----------------------

**నల్లగొండ - గవర్నర్**

విద్యతోనే సమాజంలో గౌరవం, హోదా లభిస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సమాజంలో ప్రతిష్టిత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని అన్నారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో జరిగిన 4వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన స్నాతకోత్సవంలో చాన్సలర్ హోదాలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్ తో కలిసి విద్యార్థులకు మెడల్స్, పీహెచ్డీ స్కాలర్లకు డాక్టరేట్ పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగ గవర్నర్ మాట్లాడుతూ.. 2028లోగా యూనివర్సిటీ ఏ గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు.

**బైట్ గవర్నర్ జిష్ణుదేవ వర్మ**

**పీటీసీ - నల్లగొండ**

-----------------------------

**విద్యాసంస్థల బంద్ కు పిలుపు**

రాష్ట్రంలోని ప్రైవేటు వృత్తి విద్యా కళాశాలలకు బకాయిలు చెల్లించాలనే డిమాండ్ తో ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సమాఖ్య ప్రతినిధులతో ప్రభుత్వం నిన్న రాత్రి చర్చించింది. ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు వారితో సమావేశమయ్యారు. ఈ మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రితో మరోసారి చర్చలు జరగనున్నాయి. నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ సమ్మె చేపట్టినట్లు సమాఖ్య ప్రతినిధులు తెలిపారు.

**డెస్క్**

---------------------------

**బండి సంజయ్ - వందే భారత్**

రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల కోసం వచ్చే పదేళ్లలో దాదాపు 80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. మంచిర్యాల రైల్వేస్టేషన్ లో ఈరోజు నుంచి "వందే భారత్" రైలు స్టాపేజీ సదుపాయం అందుబాటులోకి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో రైల్వే వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయని, గడిచిన పదేళ్లలో ఒక్క తెలంగాణలోనే రైల్వేల అభివృద్ధి కోసం 42 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామని చెప్పారు.

**బైట్ ... బండి సంజయ్**

**పిటిసి - మంచిర్యాల**

-------------------------

**పెద్దపల్లి జీఎస్టీ**

అన్నదాతలను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదికి రైతుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పెద్దపల్లి జిల్లాకు చెందిన యువ రైతు జంగం భాస్కర్ యాదవ్ అన్నారు. పెద్దపల్లి ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ... రైతులకు ఎంతగానో ఉపయోగపడే ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బిందు సేద్యం పరికరాలపై జీఎస్టీ తగ్గించడంతో ఎంతగానో లాభం చేకూరుతుందని అన్నారు.

**బైట్ ... జంగం భాస్కర్ యాదవ్**

**పీటీసీ, పెద్దపల్లి**

-------------------------

**Special సిరీస్- సేవా పర్వ్: 1**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సేవా-సుపరిపాలన మంత్రంతో పరివర్తన కోసం కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరిట ప్రత్యేక సిరీస్ లో భాగంగా ఈ రోజు మన పర్యావరణం జీవ వైవిధ్యాలలో ప్రభుత్వం ఎలాంటి పరివర్తన తెచ్చిందో కథనం అందిస్తున్నాము.

**(VC)**

. గత 11 ఏళ్ళుగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో, ఈ పురాతన జ్ఞానం ఒక బలమైన ఆచరణాత్మక చర్యగా మారింది.

**(S/B MODI – ENVIRONMENT 2)**

ప్రాజెక్ట్ టైగర్, ప్రాజెక్ట్ లయన్ మొదలు.... ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ చీతా వరకు, దేశం అనేక పర్యావరణాలను, వాటి అవాసాలను పటిష్టం చేసింది. పలు జాతులను పునరుద్ధరించింది. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక పులుల జనాభాకు మన దేశం ఆతిథ్యం ఇస్తోంది. ఏడు దశాబ్దాల తర్వాత చిరుతలు దేశానికి తిరిగి వచ్చాయి.

**(PM BYTE – PROJECT CHEETAH)**

భూమికి మూత్ర పిండాల్లా వ్యవహరించే మన చిత్తడి నేలలు కూడా కొత్త రూపును సంతరించుకున్నాయి. ఆసియాలో ఎత్తైన 91 రామ్‌సర్ సైట్‌ల కు మనదేశం చిరునామా గా ఉంది. వలస పక్షులను, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలను ఈ నేలలు

కాపాడుతున్నాయి. 'ఏక్ పెడ్ మా కే నామ్' ప్రచారంలో ప్రజలు 142 కోట్లకు పైగా చెట్లను నాటారు. అటవీ విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. స్పష్టమైన విధానాలు, ప్రజల భాగస్వామ్యంతో, ప్రతి ఒక్కరికీ పచ్చని, ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రభుత్వ కృషి కొనసాగుతోంది.

**MSL**

-----------------------

**కొడంగల్ ఎత్తిపోతల మంత్రి శ్రీహరి**

మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసే నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని 4వేల 350 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టడం ఈ ప్రాంత ప్రజలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. AIR ప్రతినిధి తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ.. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు నియోజకవర్గాల పరిధిలో లక్షా 25వేల ఎకరాల సాగు భూములు సస్యశ్యామలం అవుతాయన్నారు.

**Byte: Ministar Vakiti Srihari**

**పీటీసీ - నారాయణపేట**

--------------------

**ఇంజనీర్స్ డే - రేవంత్ రెడ్డి**

ఈరోజు ఇంజనీర్స్ డే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ మేధో శక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందిస్తున్న ఘనత ఇంజినీర్లదేనని ముఖ్యమంత్రి అన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినమైన ఈరోజును ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

**పిఎస్**

---------------------

**ఆసిఫాబాద్ ఇంజనీర్స్ డే**

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు శశిధర్, హ్యూమన్ అలీ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శంకర్, డైరెక్టర్ రావుల వినేష్ సహా పలువురు పాల్గొన్నారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

-----------------------

**దూరదర్శన్**

దూరదర్శన్ తన ప్రయాణానికి నేటితో 66 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 1959 సెప్టెంబర్ 15న స్థాపించిన  దూరదర్శన్ దేశంలో ప్రసార యుగానికి నాంది పలికింది. అప్పటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ మొదటి ప్రసారాన్ని ప్రారంభించారు. 1975 వరకు, ఇది ఆల్ ఇండియా రేడియోలో భాగంగా ఉండేది. 1976 ఏప్రిల్ 1న, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగంగా రూపాంతరం చెందింది. తరువాత ప్రసార భారతి పరిధిలోకి వచ్చింది. స్టూడియోలు, ట్రాన్స్ మిటర్ల విస్తారమైన నెట్‌వర్క్ తో ఇప్పుడు దూరదర్శన్ దేశంలోనే అతిపెద్ద ప్రసార సంస్థగా అవతరించింది.

**ఎస్ఎస్ డి**

------------------------

**వెదర్**

రాష్ట్రంలో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రమంతటా పలుచోట్ల  భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. హైదరాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణ పేట, సిద్ధిపేట జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురవవచ్చని పేర్కొంది. మూడు రోజుల పాటు రాష్ట్రమంతటికీ యెల్లో అలర్ట్ జారీ చేసింది.

**పిఎస్**

-------------------

**తిరుమల యునెస్కో**

కలియుగ వైకుంఠంగా భక్తులు విశ్వసించే తిరుమల కొండలకు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చోటు లభించింది. తిరుమల కొండలు సహా మనదేశం నుంచి ఏడు ప్రదేశాలను ఈ జాబితాలో  చేర్చారు.

**డెస్క్**

----------------------